





అనంతపురంలో..

ఓం.. శివోహం..!



మొదటిరోడ్డులో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న కాశీవిశ్వేశ్వరుడు



చల్లగా చూడు శివయ్యా..



నగరంలోని మొదటిరోడ్డు శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

శివకోటి ఆలయంలో ప్రత్యేక అలంకరణ

కార్తీకమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని శివాలయాలలో భక్తులు దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. పరమేశ్వరుడిని దర్శించుకుని, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయాలలో శివపార్వతుల కల్యాణోత్సవాలను నిర్వహించారు. వేకువ జామున, సాయంత్రం ఆలయ ఆవరణలు కార్తీక దీపాలతో వెలిగిపోయాయి. జిల్లా వ్యాప్తంగా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. - ఆంధ్రజ్యోతి, అనంతపురం టౌన్



● ఈ చిత్రంలో కనిపిస్తున్నవారంతా ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆర్థోవిభాగం డాక్టర్లు. విధుల్లో భాగంగా వార్డులోని రోగులను పరీక్షించి, స్కానింగ్ ఫిలిమ్‌లను ప్రొఫెసర్ సతీష్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎండీ గౌస్ పరిశీలిస్తున్నారు. వారి వెంట అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాంతన మరికొంతమంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. డాక్టర్ సతీష్‌కుమార్ ఎముకలు, కీళ్ల నొప్పులకు వైద్యం చేయడంలో చేయి తిరిగిన డాక్టర్. స్కానింగ్ రిపోర్టులు, ఎక్స్‌రే ఫిలిమ్‌లు లేకున్నా, రోగిని భౌతికంగా పరీక్షించి తీవ్రతను గుర్తించే అసాధారణ సామర్థ్యమున్న డాక్టర్ ఆయన. దేశవ్యాప్తంగా అనేక వైద్యనిపుణ కమిటీల్లో సభ్యుడు. మెడికల్ యూనివర్సిటీల విద్యార్థుల పరీక్షల కోసం ప్రశ్నపత్రాలు రూపొందించే ప్రొఫెసర్, జవాబు పత్రాలను ఖచ్చితత్వం తోకూడిన మూల్యాంకనం చేసే ప్రొఫెసర్లలో ఆయన ఒకరు. గంట సమయం పాఠం చెబితేచాలు జీవితకాలం సబ్జెక్టు గుర్తుండిపోతుందని వైద్యవిద్యార్థులు కీర్తించే గురువు ప్రొఫెసర్ సతీష్‌కుమార్. వైద్యరంగంలో ఇంతటి కీర్తిప్రతిష్టలు, గౌరవం ఉన్న ఆ డాక్టర్ విధుల్లో ఆప్రాన్‌ను మాత్రం ఏరోజు ధరించిన దాఖలాల్లేవు. ఆయన బృందంలోని అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లది అదేతీరు. వారివద్ద విద్యనభ్యసించే ఎస్ఆర్, పీజీ, హౌస్ సర్జన్లు మాత్రమే ఆప్రాన్ ధరిస్తున్నారు.

బరువైన డ్రెస్!

ఆప్రాన్, తెల్లకోటు ధరించని పెద్దాస్పత్రి వైద్యులు

- ఓపీ, ఐపీ, టీచింగ్ ఎక్కడైనా సివిల్ డ్రెస్‌లోనే..
- పెరిగిన గడ్డం, చింపిరి జుట్టుతోనే విధుల నిర్వహణ

వైద్యులను గుర్తించలేకపోతున్న రోగులు



● ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఆర్థోవిభాగం 9వ నెంబర్ ఓపీలో డాక్టర్ వద్ద పేషెంట్ తన సమస్యను చెబుతున్నాడు. ఆ వృద్ధుడు భావిస్తున్న డాక్టర్ ఒక వైద్యవిద్యార్థి. తెల్లకోటు వేసుకోవడంతో విద్యార్థే డాక్టరని భావించాడు. కానీ.. పేషెంట్ వివరాల మేరకు అవసరమైన మందులు, స్కానింగ్ రాస్తున్నది ఆర్థో విభాగాధిపతి ప్రొఫెసర్ ఆత్మారామ్. దశాబ్దాల అనుభవమున్న ప్రముఖ ఆర్థో డాక్టర్ అయినా కూడా ఆప్రాన్ ధరించకపోవడంతో పేషెంట్ దృష్టిలో డాక్టర్ కాలేకపోయాడు. హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా పనిచేసినా, అరుదైన ఆపరేషన్లు ఎన్నో విజయవంతంగా చేసి కీర్తి, ప్రతిష్ఠలు సొంతం చేసుకున్నా ఆయన విధుల్లో ఆప్రాన్ ధరించాలన్న విషయాన్ని విస్మరిస్తున్నాడు. శస్త్రచికిత్సలు చేసేందుకు ఆపరేషన్ థియేటర్‌లో గ్రీన్ ఆప్రాన్ వేసుకోవడం మినహా ఓపీ, వార్డుల విధుల్లో డాక్టర్ ఆత్మారామ్ ఆప్రాన్ ధరించిన ఆనవాళ్లు లేవని ఆర్థోవిభాగం వర్గాలు చెబుతున్నాయి.



● ఈ చిత్రంలో విద్యార్థులు ఒక అధికారికి ఫిర్యాదు చేస్తున్నట్లు, ఆయన వాటిని సీరియస్‌గా వింటున్నట్లు అనిపించవచ్చు. కానీ ఎంబీబీఎస్ చివరి సంవత్సరం విద్యార్థులకు ఒక అసోసియేట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఆనంద్‌నాయక్ పాఠాలు చెబుతున్న దృశ్యమిది. డ్యూటీలో ఆప్రాన్ ధరించాలని, చింపిరి జుట్టు, పెరిగిన గడ్డంతో విధులకు రాకూడదన్న డాక్టర్ విలువలను పాటించడంలేదు. ఓపీ డ్యూటీ అయితే రోగులను పరీక్షించి స్కానింగ్‌లు, మందులు రాసివ్వడం. వార్డులో రౌండ్స్ వేశామా, ఓటీలో ఆపరేషన్లు చేశామా, క్లాస్‌లుంటే పాఠాలు చెప్పామా అన్న తరహాలో విధులు నిర్వహిస్తున్నాడు. డాక్టర్ ఆనంద్ ఇలా డ్యూటీకి రావడం ఏమరుపాటేమి కాదు. రోజు ఇలాగే విధులు నిర్వహిస్తాడని వైద్య విద్యార్థి వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇలా ఒక్క ఆర్థోవిభాగం డాక్టర్లే కాదు ప్రభుత్వ వైద్యవిద్య కళాశాల, వైద్యశాల, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని అన్ని విభాగాల డాక్టర్లు ఎవరూ విధుల నిబంధనలు పాటించడంలేదు. అతికొద్దిమంది వైద్యులు మాత్రమే తెల్లకోటు ధరించి, స్టెతస్కోప్‌ను మెడలో వేసుకుని వస్తున్నారు. దశాబ్దాల వైద్య అనుభవమున్న డాక్టర్లు సివిల్ డ్రస్సుల్లో వచ్చిపోతున్నారు. వారివెనుక తెల్లకోటు ధరించిన విద్యార్థులుంటేనే పెద్దడాక్టర్లని గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడింది. డాక్టర్ ఎవరో, సిబ్బంది ఎవరో, విద్యార్థులెవరో గుర్తించలేపోతున్నట్లు పలువురు రోగులు చెబుతున్నారు. భావి వైద్యులకు పాఠాలు బోధించే ప్రొఫెసర్లే ఇలా ఉంటే, వారి నుంచి స్ఫూర్తి పొందిన విద్యార్థులు వేషధారణలో ఎలా తయారవుతారో..?

నిబంధనలు ఇలా...

వైద్యులకు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) కొన్ని నిబంధనలు రూపొందించింది. ఒక డాక్టర్‌గా తెల్లకోటు ధరించాలి. స్టెతస్కోప్‌ను పెట్టుకోవాలి. పెరిగిన గడ్డం, జుట్టుతో విధులు నిర్వర్తించరాదు. పాదంనుంచి మెడవరకు కప్పివుంచేలా ఫుల్ యూనిఫాంలోనే డాక్టర్లుగా రోగులకు వైద్యసేవలందించాలి. కాని పెద్దాస్పత్రిలో డాక్టర్లు ఈ నిబంధనలు పాటించడం లేదు. ఔట్ పేషెంట్(ఓపీ), ఇన్ పేషెంట్(ఐపీ), విద్యార్థులకు పాఠాలు బోధించే తరగతులకు సివిల్ డ్రస్‌లోనే హాజరవుతున్నారు. దీంతో ఎవరు డాక్టరో గుర్తించడం కష్టంగా మారుతోంది.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం వైద్యం



ఆప్రాన్ ధరించే విధులకు రావాలి

ప్రతి డాక్టర్ ఆప్రాన్ ధరించే విధులకు హాజరు కావాలి. ఐడీ కార్డును మెడలో వేసుకోవాలి. ఎన్ఎంసీ నిబంధనల మేరకు ప్రతి డాక్టర్ వైట్‌కోట్‌లోనే విధులు నిర్వహించాలి. దీంతోపాటు నీట్ షేవ్ ఉండాలి, షూష్ వేసుకోవాలి, ఐడీ కార్డు ఉండాలి. ఫుల్‌యూనిఫాంలోనే డ్యూటీకి రావాలి. డాక్టర్లే కాదు స్టూడెంట్స్, నర్సింగ్, పారామెడికల్ తదితర విభాగాల సిబ్బంది మొత్తం యూనిఫామ్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

అనంతలో ఉక్కు పరిశ్రమ

- రూ. 1247 కోట్ల పెట్టుబడి... 1100 మందికి ఉపాధి
- మంత్రి మండలి ఆమోదం



అనంతపురం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మంత్రిమండలి సమావేశంలో.. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో సుగ్నా స్పాంజ్, పవర్ ప్రైవేట్ లిమిటెడ్ సమీకృత టీఎంటీ బార్ ప్లాంట్(ఉక్కు) ఏర్పాటు కోసం 308 ఎకరాలు కేటాయించాలన్న ఆ సంస్థల ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 308 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా ఏడాదికి 0.66 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కూడిన ఉక్కును తయారు చేయనున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా 1100 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. పరోక్షంగా వందల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మా పొలాలను రక్షించండి

- ఇష్టారాజ్యంగా కంకర క్వారీల్లో తవ్వకాలు
- కలెక్టరేట్‌లో క్రిష్ణంరెడ్డిపల్లి రైతుల వినతి



అధికారులకు సమస్య వివరిస్తున్న క్రిష్ణంరెడ్డిపల్లి రైతులు

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండల పరిధిలోని తమ పొలాలను కంకర క్వారీలు, క్రషర్ల నుంచి నుంచి రక్షించాలని క్రిష్ణంరెడ్డిపల్లి రైతులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో క్రిష్ణంరెడ్డిపల్లి రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్నేళ్లుగా తాము అక్కడ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని తెలిపారు. గ్రామ సమీపంలోని చియ్యేడు పరిధిలోని కంకర క్వారీల్లో ఇష్టారాజ్యంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని వివరించారు. దీంతో బోర్లు ప్రకంపనలకు గురై నీరు రాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పాటు పంట నష్టం జరుగుతోందని వాపోయారు. పది సంవత్సరాలుగా లీజుదారులు ఇష్టానుసారంగా తవ్వకాలు చేస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారని అన్నారు. దుమ్ము, ధూళి పంటలపై పడి నష్టపోతున్నామని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ శబ్దాలతో రాత్రి సమయాల్లో నిద్ర పట్టడం లేదని, అధికారులు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో రైతులు కాటమయ్య, అనంతయ్య, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, పెద్దన్న తదితరులు ఉన్నారు.

నిర్లక్ష్యం వీడాలి : కలెక్టర్

ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చే అర్జీలపై నిర్లక్ష్యం వీడాలని కలెక్టర్ ఒ.ఆనంద్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ వినతులు స్వీకరించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మొత్తం 377 అర్జీలు అందజేశారు. జేసీ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డీఆర్ఓ మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఈనెల 17 నుంచి 30వరకు క్షేత్రస్థాయిలో ఇంటింటి కుష్ఠువ్యాధి నిర్ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారులకు సహకారాలు అందించి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోండి

● కలెక్టర్ ఆనంద్



అనంతపురం కలెక్టరేట్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఒ.ఆనంద్ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలుపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రస్తుతం ఉన్న 185 స్కానింగ్ సెంటర్ల పనితీరుపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్యవివాహాలపై అవగాహనతో పాటు లింగ నిర్ధారణ నేరమని తెలియజేస్తూ విస్తృతంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలోని ఆరోగ్యశాఖ సిబ్బంది, పోలీస్, న్యాయ శాఖాధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న సహాయ పునరుత్పత్తి కేంద్రాల పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ ఈబీ దేవి, స్త్రీ వైద్య నిపుణులు శంషాద్‌బేగం, ఆర్డీటీ ప్రతినిధి దుర్గేష్, రెడ్స్ భానుజా తదితరులు పాల్గొన్నారు.

మాసం నుంచి మోసం

గుంతపల్లి స్కూల్లో విద్యార్థులకందని మధ్యాహ్న భోజనం

నెల రోజులుగా ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్న పిల్లలు

భోజనం పెట్టినట్లుగా రికార్డుల్లో లెక్కలు



గుంతపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులు



నెల రోజులుగా పిల్లలకు భోజనం అందించినట్లు రికార్డులో లెక్కలు

కనగానపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నెల రోజులుగా మధ్యాహ్నం పూట పిల్లలకు మెతుకు బువ్వ పెట్టలేదు. గరిటె కూర వేయలేదు. కానీ రికార్డుల్లో మాత్రం అన్నీ సక్రమంగా చేసినట్లు రాసుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలా జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుంతపల్లి ప్రాథమిక పాఠశాలలో 13 మంది విద్యార్థులుండగా, వారికి పాఠాల చెప్పేందుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. పిల్లలు తక్కువగా ఉండటంతో గిట్టుబాటు కాదని ఏజెన్సీ నిర్వాహకులు భోజనం చేయకుండా ఉన్నారు. పిల్లలకు భోజనం వండి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆ పాఠశాల ఉపాధ్యాయుడు కోరినా ఎవరూ ముందుకు రాలేదు. దీంతో విద్యార్థులు ఇంటకి వెళ్లి భోజనం చేస్తున్నారు. నెల రోజులుగా పాఠశాలలో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ విద్యశాఖ అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా నెల రోజుల నుంచి పిల్లలు ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నప్పటికీ, పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసినట్లు రికార్డులో నమోదు చేయడం గమనార్హం. పాఠశాలలో భోజనాలు వండటం లేదనే విషయం బయటికి రావడంతో ఎంఈఓ శ్రీదేవి సోమవారం మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లారు. విద్యాకమిటీతో సమావేశం జరిపి కొత్త ఏజెన్సీ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

మీ ఆయన నా జేబులో ఉన్నాడా ?

బాధితురాలిపై ఎస్ఐ హూంకరింపు

న్యాయం కోసం ఎస్పీ కార్యాలయానికి బాధితులు

(6వ పేజీలో...)



అనంత రైల్వే స్టేషన్‌లో రాత్రి 11 గంటల సమయంలో జీఆర్పీ పోలీసుల తనిఖీలు

పోలీస్ అలర్ట్..!

జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు

ఢిల్లీలో బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అనంతపురం నగరంతోపాటు అన్ని ప్రధాన పట్టణాలలో సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. బస్టాండులు, ప్రధాన కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నదీ ఆరా తీశారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో జీఆర్‌పీ పోలీసులు, గుత్తిలో ఆర్‌పీఎఫ్ పోలీసులు ప్రయాణికుల లగేజీ బ్యాగులను తనిఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించారు. ఐడెంటిటీ కార్డులను పరిశీలించారు.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం క్రైం

(మరిన్ని ఫొటోలు 6వ పేజీలో)

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007

కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో నవంబర్ 21, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762018636	వీరాంజనేయులు ఐ
శాఖ పేరు: అనకాపల్లి	
053562016349	మేడశెట్టి అప్పారావు
053562014690	మేడశెట్టి అప్పారావు
శాఖ పేరు: అనంతపురం	
043962018433	కిషోర్ జంగిడ్
శాఖ పేరు: అంతర్వేదిపాలెం	
284662001240	కొల్లాబత్తుల వినోద్ బాబు
శాఖ పేరు: బెండపూడి	
307162001648	వెల్నాటి సీతబాబు
శాఖ పేరు: భీమవరం	
070462004492	కండుల వెంకట శ్రీనివాసరావు
శాఖ పేరు: బొల్లవరం - నందికొట్కూరు	
306862000795	షేక్ ఖాజా పీర్
శాఖ పేరు: చింతలపూడి	
814662000012	పెరుగుల చిన్న
814662000013	తొర్లపాటి రాజా
శాఖ పేరు: చీరాల	
238662001510	బంటిలం అనంతలక్ష్మి
శాఖ పేరు: కడప	
067462011061	పి. లక్ష్మి శోభ
శాఖ పేరు: ధర్మవరం	
103462014597	వేరుగంటి శివయ్య
శాఖ పేరు:గుంతకల్	
067162012497	ఎం.పి. శివయ్య
శాఖ పేరు: జంగమేశ్వరపురం	
307362001686	గోవిందరాజు వల్లేపు
307362001989	తమ్మిశెట్టి శ్రీను
శాఖ పేరు: జగ్గంపేట	
307462001473	పాలపర్తి వెంకటేశ్వర్లు
307457000005	చింతల సత్తెమ్మ
శాఖ పేరు: కడియం	
440962001135	గద్దే గణేష్
శాఖ పేరు: కదిరి	
395462003938	ఎ. సురేష్
శాఖ పేరు: కైకలూరు - ఆంధ్రప్రదేశ్	
377462001480	గుబ్బల సత్తి
శాఖ పేరు: కంచికచర్ల	
068662013505	రమేష్ గూడె
శాఖ పేరు: కరిమెన	
752462000998	టి. రత్నమయ్య
శాఖ పేరు: కర్నూలు - సి క్యాంప్	
756762002103	కొండె ప్రీతి
శాఖ పేరు: లంకెలపాలెం	
325357000027	మాలంగి రాఘవేంద్రరావు
శాఖ పేరు: మార్కాపురం	
395162001564	గుమ్మ కొండయ్య
శాఖ పేరు: నందలూరు	
177562000680	గాలి ఓబులేష్
శాఖ పేరు: నంద్యాల	
068862014593	ఎస్. భాస్కర్
068862013205	షేక్ హసీనా
శాఖ పేరు: నర్సీపట్నం	
400262003835	సాహుకారి కిరణ్‌కుమార్
400262003740	సాహుకారి కిరణ్‌కుమార్
శాఖ పేరు: నెల్లూరు	
631062022574	దద్దాల మల్లికార్జున రావు
631062022692	దద్దాల మల్లికార్జున రావు
631062022905	దద్దాల మల్లికార్జున రావు
శాఖ పేరు: పలమనేరు - ఆంధ్రప్రదేశ్	
363162002179	పి. రాజశేఖర్
శాఖ పేరు: పలాస	
069962011780	రేగి ధనలక్ష్మి
శాఖ పేరు: పంచలింగ	
306562001134	షేక్ షకీరా బేగం
306562001439	చాకలి రామాంజనేయులు
శాఖ పేరు: పెద్ద టేకూరు	
285762000642	వడ్డే శ్రీలేఖ
శాఖ పేరు: పెద్దాపురం	
067862017037	పేరిగిన శ్రీనివాస్
శాఖ పేరు: పోరంకి	
236862001956	గూడపల్లి వెంకటలక్ష్మి
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008123	పురువతిలి సంతోష్ నాయుడు
శాఖ పేరు: రాజాం	
378062003610	సంతోష్ కుమార్ కొల్లా
శాఖ పేరు: రేపల్లె	
400162003962	పి.టి.కృష్ణవేణి
శాఖ పేరు: శ్రీకాకుళం	
070062002709	గుడ్ల శైలజ
శాఖ పేరు: తాడేపల్లి గూడెం	
253062001936	మాఖవరపు ప్రియాంక
శాఖ పేరు: తాడిపత్రి	
130562007895	పెల్లఖాదర్ సాదిక్ హుస్సేన్
శాఖ పేరు: తణుకు	
253162007013	జూపల్లి రామతులసి రెడ్డి
శాఖ పేరు: తుని	
197962010048	కనకరాజు గింజల
శాఖ పేరు: విజయవాడ - కృష్ణానగర్	
438062000816	హర్షవర్ధన్ బోడేపూడి
శాఖ పేరు: విజయవాడ - సూర్యారావుపేట	
448562000022	రావులపల్లి సతీష్
శాఖ పేరు: వినుకొండ	
395062000116	శ్రీనివాసరావు పెరెటి
శాఖ పేరు: విశాఖపట్నం - ఆటోనగర్	
443762000217	కొలుసు మణికుమార్
శాఖ పేరు: విశాఖపట్నం - దొండపర్తి	
550557000005	ఆర్. జయరామ్
శాఖ పేరు: విశాఖపట్నం - దాబా గార్డెన్	
745457000023	అనంతపట్నాయకుని కృతి
శాఖ పేరు: విశ్వేశ్వరాయపురం	
284962000656	గేద్దం జయరాజు
శాఖ పేరు: హొమ్మంగి	
307262001732	షేక్ నాగూర్ సాహెబ్
307262002260	గట్టెం వీరలక్ష్మి
శాఖ పేరు: ఒంటిమిట్ట	
211262000998	కదిరి కదపమ్మ
శాఖ పేరు: గజ్వేల్	
774157000031	జాగల్ కిషోర్ ఉపాధ్యాయ్
శాఖ పేరు: హైదరాబాద్ - ఎల్.బి.నగర్	
131462001813	అప్పారావు మన్నవ
శాఖ పేరు:హైదరాబాద్ - చందానగర్	
058857000049	మొదలి మహేష్
శాఖ పేరు: హైదరాబాద్ - మాదాపూర్	
004062029656	మాదాసు మల్లికార్జున
శాఖ పేరు: ఇప్పగూడెం	
286362002126	కత్తుల గాలయ్య
శాఖ పేరు: జనగాం	
070362017781	కందుల మంజుల
శాఖ పేరు: కరీంనగర్ - మంకమ్మతోట	
130762002628	కడకుంట్ల రాజమల్లేష్
శాఖ పేరు: కోతనవాని పల్లి	
222262001125	అరుకటి గోవిందమ్మ
శాఖ పేరు: లింగంపల్లి	
762162000632	ఆదాజ గంగారాం రావు
శాఖ పేరు: మహబూబాబాద్	
750162004048	బోడ రమేష్
శాఖ పేరు: మల్లనాయకున పల్లి	
375062002469	ఎం.బి.సుబ్రమణ్యం
375062002486	ఏదుల సునీల్
శాఖ పేరు: మోతిల	
236757000040	రాజు బంగారి
శాఖ పేరు: రూపాలంగుడి	
793862000219	జి. విమలమ్మ
శాఖ పేరు: సిద్దిపేట	
069162023368	యాళ్ళ లింగారెడ్డి
శాఖ పేరు: ఉప్పనూరు	
222462001292	బోయ తిరుమలేష్
శాఖ పేరు: వనపర్తి	
131162023745	వంగలి వెంకటమ్మ
131162024573	గండ్రెడ్డి నరహరి రెడ్డి

తేది : 11.11.2025

ప్రదేశం: అనకాపల్లి, అన్నమయ్య, అనంతపురం, బాపట్ల, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, గుంటూరు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్‌టీఆర్, పల్నాడు, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, చిత్తూరు, తిరుపతి, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి, వైఎస్ఆర్, అనంతపూర్, కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, వనపర్తి, వరంగల్, మెదక్, నెల్లూరు, సి.సి.కుంట, ముదిగుబ్బ, ఖమ్మం

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

పోలీస్ అలర్ట్

ఢిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో

ముమ్మర తనిఖీలు

● బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లలో పెరిగిన నిఘా

● అనంతలో గట్టి భద్రత


అనంతపురం విద్యుత్ నగర్ సర్కిల్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ శ్రీకాంత్


గుత్తి రైల్వే స్టేషన్‌లో రాత్రి 11.30 సమయంలో కాచిగూడ-పుదుచ్చేరి రైలు దిగిన ప్రయాణికులను తనిఖీ చేస్తున్న ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది


గుత్తి పట్టణంలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు


అనంత బస్టాండ్ సమీపంలో త్రీ టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ తనిఖీలు


బొమ్మనహాళ్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ

బీసీ రుణం అయోమయం..!

రుణ యూనిట్లు మంజూరైనా విడుదల కాని నిధులు

పూలే జయంతి రోజున ఆర్భాటంగా చెక్ విడుదల.. నెలలు గడుస్తున్నా.. అందని రుణాలు

● లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు
● కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ
● యంత్రాంగం మౌనం..


రుణాలకు సంబంధించిన చెక్‌ను విడుదల చేస్తున్న అప్పటి కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం విద్య, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ రుణాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూనిట్లు మంజూరు చేసి నెలలు గడిచినా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదు. జిల్లా యంత్రాంగం మాత్రం పూలే జయంతి రోజున చెక్కు విడుదల చేసి.. హంగామా చేసింది. నేటికీ సబ్సిడీ రుణాలు అందక లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. నిధులు ఎప్పుడు విడుదలవుతాయోనని చెప్పేవారు కూడా కరువయ్యారు.

వైసీపీ హయాంలో నిర్వీర్యం

బీసీ కార్పొరేషన్‌లో బడుగు, బలహీనవర్గాల వారితో పాటు ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఓసీలకు ప్రభుత్వం తరఫున వివిధ రకాల రుణాలు


బీసీ కార్పొరేషన్ కార్యాలయం

మంజూరు చేస్తారు. గత వైసీపీ సర్కారు ఇలాంటి కార్పొరేషన్లను నిర్వీర్యం చేసింది. ఛైర్మెన్‌ను నియమించి, వారికి కనీస సౌకర్యాలు కల్పించిన పాపాన పోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేషన్ల ద్వారా పేదోళ్లకు పథకాలు మంజూరు చేసి ఆదుకోవాలని భావించింది. అందులో భాగంగా అనంత జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా వేలాది మందికి బ్యాంకు రుణాలను సబ్సిడీపై మంజూరు చేయాలని చర్యలు చేపడుతోంది. జిల్లా యంత్రాంగం సైతం ఆయావర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరించి, యూనిట్లు మంజూరు చేసింది.

ఆర్భాటంగా చెక్ విడుదల

జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా మొత్తం 2,429 రుణ యూనిట్లు మంజూరు చేశారు. ఇందుకోసం 50శాతం సబ్సిడీతో రూ.52.31 కోట్లు కేటాయించారు. ఇందులో ప్రభుత్వం రూ26.15 కోట్లు ఇస్తే.. బ్యాంకులు అంతే మొత్తంలో రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇంతవరకు ఈ యూనిట్లకు డబ్బు మంజూరు కాలేదు.

జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణ యూనిట్లు

పేరు	యూనిట్లు	సబ్సిడీ(రూ.)	బ్యాంకులోను(రూ.)	విలువ(రూ.)
బీసీ కార్పొరేషన్	1,728	16.45కోట్లు	16.45కోట్లు	32.90కోట్లు
ఈబీసీ	102	88.50లక్షలు	88.50లక్షలు	1.77కోట్లు
కమ్మ	58	50.50లక్షలు	50.50లక్షలు	1.01కోట్లు
రెడ్డి	29	25లక్షలు	25లక్షలు	50లక్షలు
వైశ్య	21	18లక్షలు	18లక్షలు	36లక్షలు
బ్రాహ్మణ	14	12లక్షలు	12లక్షలు	24లక్షలు
క్షత్రియ	1	లక్ష	లక్ష	2లక్షలు
కాపు	344	5.77కోట్లు	5.77కోట్లు	11.55కోట్లు
మేదర, కుమ్మర	132	1.98కోట్లు	1.98కోట్లు	3.96కోట్లు
మొత్తం యూనిట్లు	2,429	26.15కోట్లు	2,615కోట్లు	52.31కోట్లు

జనరిక్ మందుల షాపులు.. కుట్టుమిషన్లూ అంతే..

ఈబీసీ కార్పొరేషన్ కింద జిల్లాలో వివిధ వర్గాలకు కలిపి 72 జనరిక్ మందులషాపులను మంజూరు చేశారు. ఇందుకోసం రూ5.76 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఇందులో సగం సొమ్ము ప్రభుత్వం ఇస్తే మిగిలిన సగం బ్యాంకులు రుణాల రూపంలో మంజూరు చేస్తాయి. వీటికి పైసా కూడా రాలేదు. అలాగే జిల్లాలో 4,083 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చారు. వీరందరికీ కుట్టుమిషన్లను బీసీ కార్పొరేషన్ ద్వారా అందించాల్సి ఉంది. ఇప్పటికీ ఒక్క కుట్టుమిషన్ కూడా రాలేదు. చివరకు కుట్టుశిక్షణ ఇచ్చిన సంస్థలకు అందుకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించలేదు. దీంతో ఆయావర్గాలకు ఎదురుచూపులు తప్పలేదు.

అధికారుల అత్యుత్సాహం

బీసీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదు. ఈ ఏడాది పూలే జయంతి రోజున అప్పటి కలెక్టర్ వినోద్‌కుమార్, ప్రజాప్రతినిధులు చెక్ విడుదల చేశారు. ఇప్పటికీ అందుకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల కాలేదు. దీంతో లబ్ధిదారులు.. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వారికి ఏం చెప్పాలో అర్థంకాక యంత్రాంగం తలలు పట్టుకుంటోంది.

ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉంది



కొత్తగా ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్నా. కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. అవి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమవుతాయి. కుట్టుమిషన్ల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్తాం.

-రామసుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ

మీ ఆయన నా జేబులో ఉన్నాడా ?

బాధితురాలిపై ఎస్ఐ హూంకరింపు

న్యాయం కోసం ఎస్పీ కార్యాలయానికి బాధితులు

అనంతపురం క్రైం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): 'ఏంటి..! మీ ఆయన నా జేబులో ఉన్నాడా? తెచ్చి ఇవ్వడానికి' ఇదీ ఓ బాధితురాలు స్టేషన్‌కు వెళితే ఎస్ఐ నుంచి వచ్చిన హూంకరింపుతో కూడిన సమాధానం. ఇలా కొందరు పోలీస్ అధికారులు బెదిరింపు ధోరణిలో సమాధానం ఇస్తుంటే... మరికొందరు దివ్యాంగులు అనే కనికరం కూడా చూపడం లేదు. దీంతో స్థానిక స్టేషన్లలో తమకు న్యాయం జరగదని భావించిన పలువురు ఎస్పీ కార్యాలయం మెట్లు ఎక్కుతున్నారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు సోమవారం జిల్లాలోని పలుప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. తర్వాత పలువురు మీడియాతో తమ ఆవేదన వ్యక్తం చేశారు.



మూడు నెలలుగా తిరుగుతున్నా

మూడు నెలలుగా తిరుగుతున్నా గార్లదిన్నె ఎస్ఐ తనకు న్యాయం చేయడంలేదంటూ సంజీవపురానికి చెందిన బాధితురాలు బొగ్గు మంజుల వాపోయారు. తన భర్త భాస్కర్ మూడు నెలల కిందట ఓ అమ్మాయితో వెళ్లిపోయాడని తెలిపారు. ఈ సమస్యపై అడిగేందుకు గార్లదిన్నె పోలీస్‌స్టేషన్‌కు గత మూడు నెలలుగా తిరుగుతున్నానని వాపోయారు. ఎస్ఐ ఏమాత్రం స్పందించడం లేదని, పైగా మీ ఆయన నా జేబులో ఉన్నాడా అంటూ తిడుతున్నాడని ఆమె వాపోయారు. ఎంపీటీసీ విశ్వనాథ్, ఓ అమ్మాయి కుటుంబ సభ్యులతో డబ్బులు తీసుకుని వాళ్లకు అనుకూలంగా మాట్లాడుతున్నారంటూ ఆరోపించారు. తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

నా సెల్‌ఫోన్ ఎప్పుడు దొరుకుతుందో?



ఇతడి పేరు ఓబులేసు. తాడిపత్రి ప్రాంతంలోని ఏడిగడ్డపాళెంలోని బంకమట్టి వీధిలో నివాసం ఉంటున్నాడు. పక్షవాతం వచ్చింది. ఒక చెయ్యి పనిచేయదు. పక్షవాతం కావడం వల్ల మూతి సొట్టపోయింది. దీంతో మాట్లాడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తాడిపత్రిలో గత నెల 6న ఆటోలో రూ. 10 వేల విలువైన సెల్‌ఫోన్ పోయిందని తెలిపారు. ఫోన్ పోయిన తర్వాత రోజే తాను తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. అయితే 'సెల్‌ఫోన్ దొరికితే చెప్పి పంపుతాం అని పోలీసులు అంటున్నారు. ఎప్పుడు దొరుకుతుందో ఏమో ' అని ఆయన వాపోయాడు.

కంప్లైంట్ ఇస్తే నరికేస్తాం అంటున్నారు..



భూ వివాదంలో తనపై కొడవలితో దాడి చేసిన వారిపై కేసు పెట్టాలని ఐదు సార్లు స్టేషన్‌కు వెళ్లినా న్యాయం జరగలేదని మైలారంపల్లికి చెందిన గంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డే తిరులేసు, ఆయన భార్య కవిత నా పొలంలోనే మామిడి చెట్లు నాటారు. ఆ ఇద్దరితోపాటు శంకరయ్య, సునీత, లక్ష్మీదేవి కలిసి నా మీద దాడి చేశారంటూ వాపోయారు. పైగా కంప్లైంట్ ఇస్తే నరికేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆమె గగ్గోలు పెట్టారు. వారిపై ఉరవకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు వాళ్లను స్టేషన్‌లోకి పిలిచి మాట్లాడతారు. తనను మాత్రం స్టేషన్ దగ్గర కూర్చోబెట్టి వెనక్కు పంపుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

బాక్సులు మాయం..!

● బస్సుల్లో కనిపించని ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ● నిర్వహణను వదిలేసిన ఆర్టీసీ


ఆర్టీసీ బస్సులో ఖాళీగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్

జిల్లాలో పరిస్థితి ఇదీ..
ఆర్టీసీ డిపోలు : ఆరు
మొత్తం బస్సులు : 391 బస్సులు
అద్దె బస్సులు : 119
పల్లె వెలుగు బస్సులు : 196
అల్ట్రా పల్లె వెలుగు బస్సులు : 14
ఎక్స్‌ప్రెస్ బస్సులు :119
రోజు తిరిగే కిలోమీటర్లు 1.48 లక్షలు
రోజు జిల్లాలో ప్రయాణించే ప్రయాణికులు : 1.34 లక్షలు
ప్రతి రోజూ వచ్చే ఆదాయం: రూ.66.89 లక్షలు

ధర్మవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని చాలా మంది ప్రయాణికులు భావిస్తున్నారు. బస్సుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టి సారించడం లేదు. బస్సులు ప్రమాదానికి గురైతే ప్రయాణికులకు కనీసం ప్రథమ చికిత్స కూడా లభించడం లేదు. దగ్గరలోని ఆసుపత్రికి రక్తమోడుతూ వెళ్లాల్సిందే. తాత్కాలిక ఉపశమనంగా ఆర్టీసీ బస్సుల్లో గతంలో ప్రథమ చికిత్స పెట్టెల్లో మందులు అందుబాటులో ఉండేవి. వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేయడంతో ప్రయాణికుల భద్రత గాలికి వదిలేసినట్లయింది. రాష్ట్రంలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలోనయినా అధికారులు మేల్కోకపోవడం గమనార్హం. జిల్లాలో ఆర్టీసీ బస్సుల రాకపోకలు పెరుగుతున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మరింత రద్దీ పెరిగింది. బస్సుల వసతులపై అధికారులతో సమీక్షించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు లేవనే చెప్పవచ్చు. చాలా బస్సుల్లో మెడికల్ కిట్లు లేవు. ఉన్నా.. చాలా వరకు కాలం చెల్లిన మందులే ఉన్నాయని ప్రయాణికులు అంటున్నారు. అసలు హైదరాబాద్ సర్వీసులోనే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కనిపించలేదు.



నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

మోటారు వాహనాల చట్టం ప్రకారం ఆర్టీసీ, విద్యాసంస్థల బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలి. ఇందులో దూది, కత్తెర, టించర్, అయోడిన్, యాంటిసెప్టిక్ క్రీం, కాటన్ బ్యాండేజీ, వాటర్ ప్రూఫ్ ప్లాస్టర్ వంటివి ఉండాలి. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్ సీటు వెనకాల ఈ ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ పెట్టెలో ఉన్న సామాగ్రితో కండక్టర్ ప్రథమ చికిత్స చేయాలి. జిల్లాలోని బస్సుల్లో చాలా వరకు ప్రథమ చికిత్స పెట్టెలు కనుమరుగయ్యాయి. కొన్ని బస్సుల్లో పెట్టెలున్నా మందులు ఉండటంలేదు. అందులో డ్రైవర్లకు సంబంధించిన సామగ్రి లేదా కండక్టర్లు టికెట్ రోల్స్ పెట్టుకుంటున్నారు.

బాక్సులే కనిపించలేదు



కొన్ని ఆర్టీసీ బస్సుల్లో అసలు ఫస్ట్ ఎయిడ్ బాక్సులే కనిపించలేదు. కొన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉన్నా అందులో ఏమీ ఉండవు. పేపర్లు, దూది మాత్రమే కనిపిస్తాయి. ఉచిత బస్సు ప్రయాణం వచ్చాక చాలా మంది వృద్ధులు, నడవలేనివారు ఎక్కి, దిగే సందర్భాల్లో గాయపడుతుంటారు. కానీ ఎవరికీ మందులు వేయడం లేదు, కట్లు కట్టడంలేదు. దీనిపై ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- బాలయ్య, తాడిపత్రి

ప్రతి బస్సులో ఏర్పాటు చేస్తాం

చాలా బస్సుల్లో ఫస్ట్‌ఎయిడ్ కిట్లులేవన్నది వాస్తవమే. ప్రతి బస్సుకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందజేస్తున్నాం. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో డ్రైవర్లకు రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా డ్రైవింగ్‌పై ప్రత్యేక సూచనలు తెలియజేస్తున్నాం. ప్రతి రోజూ డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం.

-మధుసూదన్, ఆర్ఎం, ఆర్టీసీ



హైదరాబాద్ సర్వీసులో కూడా కనిపించని ఫస్ట్ ఎయిడ్‌బాక్స్

ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఉంచాలి



ఆర్టీసీ బస్సుల్లోని ఫస్ట్ ఎయిడ్ బాక్సులో మెడికల్ కిట్లను ఉంచాలి. అసలే ప్రస్తుతం ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఈ క్రమంలో బస్సు ఎక్కే సమయంలో తోపులాటలో రక్తగాయాలయినప్పుడు లేదా బస్సు దిగే సమయంలో డోర్ నుంచి జారి పడినప్పుడు గాయాలయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలో బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఉంటే కట్టుకట్టి ప్రథమ చికిత్స చేయించుకోవచ్చు. ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలి. -చంద్ర, ముదిగుబ్బ

గొర్రెలు, మేకలకు ఆంత్రాక్స్ వ్యాక్సిన్లు

● పశుసంవర్ధక శాఖ జేడీ ప్రేమ్‌చంద్

అనంతపురం అర్బన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రాంతాల్లో గొర్రెలకు ఆంత్రాక్స్ వ్యాక్సిన్లు వేశామని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రేమ్‌చంద్ పేర్కొన్నారు. జిల్లాలోని బొమ్మనహాల్, ఆత్మకూరు, కూడేరు, విడపనకల్లు, తాడిపత్రి మండలాల్లో గొర్రెలు, మేకలు ఆకస్మికంగా మృతి చెందాయన్నారు. ఈ పరిణామంతో ఆంత్రాక్స్ సోకిందన్న అనుమానంతో జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం అధికారులు, సిబ్బంది ద్వారా తక్షణమే రక్తనమూనాలు సేకరించామని తెలిపారు. ఆంత్రాక్స్ వ్యాధి బ్యాక్టీరియాను మైక్రో స్కోప్ ద్వారా పరిశీలించి, వ్యాధి సోకినట్లు నిర్ధారించామని వివరించారు. ఆ సమాచారాన్ని సంబంధిత పశు వైద్యాధికారులకు అందజేసి, వ్యాధి సోకిన ప్రాంతాల్లో 5 కిలో మీటర్లలోపు ఉన్న గొర్రెలు, మేకల సంఖ్యను తెలుసుకొని వాటికి వ్యాక్సిన్లు వేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వ్యాధి సోకిన ప్రాంతంలోని గొర్రెలు, మేకల కళేబరాలను జాగ్రత్తగా పూడ్చివేసి, మిగిలిన జీవాలకు సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ఆంత్రాక్స్ వ్యాధి నిర్ధారణ అయిన మండలాల్లో మిగిలిన ఆరోగ్యకరమైన గొర్రెలు, మేకలకు 35,470 డోస్‌లు వేయించామని తెలిపారు. మరో లక్ష డోసులు సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు.

రేపు అనంతలో ప్రజా ఉద్యమం

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12వతేదీ అనంతపురంలో ప్రజా ఉద్యమం పేరుతో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై టవర్‌క్లాక్, లలిత కళాపరిషత్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం ఆర్డీఓకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కూలీలకు అవగాహన కల్పించండి

● వీసీలో కలెక్టర్ ఆనంద్

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో పలు అంశాలపై ఆయా శాఖల అధికారులు, ఆర్డీఓలు, ఎన్డీసీలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జేసీ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని 569 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం డైలీ లేబర్ టర్నవుట్ కింద 17,800 మంది పనులకు వస్తున్నారన్నారు. ప్రతి మండలం నుంచి మరింత ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి పనుల కింద కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. జిల్లాలో ఉపాధి పని జరగని గ్రామ పంచాయతీలు ఉండరాదన్నారు. ఉపాధి పనుల్లో విడపనకల్లు మండలం వెనుకబడి ఉందని, ప్రతి రోజు అవగాహన కల్పించి పనుల్లో పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. 90రోజుల హౌసింగ్‌లో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మాజీ సైనికులకు ఆయా మండలాల్లో భూమి పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీసీలో కేఆర్‌ఆర్సీ ఎస్‌డీసీ తిప్పేనాయక్, సీపీఓ అశోక్‌కుమార్, హౌసింగ్ పీడీ శైలజ, డ్వామా పీడీ సలీమ్‌బాషా, డీపీఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కైలాసనాథ అలంకరణలో బుగ్గ రామలింగేశ్వరుడు

తాడిపత్రి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారు కైలాసనాథ అలంకరణలో దర్శనమిచ్చారు. కార్తీక మాసం మూడోవారం కావడంతో భక్తులు స్వామి దర్శనానికి పోటెత్తారు. ఓం నమఃశివాయ అంటూ భక్తుల నామస్మరణతో ఆలయ పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. సాయంత్రం మహిళలు పెద్దఎత్తున దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.


కైలాసనాథుడిగా స్వామి

గుత్తి మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం కోయంబత్తూరు-మదార్ (వయా గుత్తి) ప్రత్యేక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కోయంబత్తూరు-మదార్ ప్రత్యేక రైలు (నం. 06181) ఈ నెల 13, 20, 27, డిసెంబరు 4 తేదీల్లోనూ, దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 06182) ఈ నెల 16, 23, 30, డిసెంబరు 7 తేదీల్లో నడపనున్నట్లు వెల్లడించారు. ఈ రైలు తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పట్టి, కాట్పాడి, రేణిగుంట, కడప, యర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ముడ్‌ఖేడ్, నాందేడ్, పూర్ణా, హింగోళి డెక్కన్, వాసిం, అకోలా, మల్కాపూర్, భుసవల్, జల్‌గావ్, పల్ది, నాదుర్బార్, ఎడ్నా, సూరత్, భరుచ్, వడోదర, గోద్రా, రత్లం, జవోరా, మండ్‌సోర్, నీమచ్, చత్తీస్‌ఘర్, భిల్వారా, బిజయ్‌నగర్, నాసిరాబాద్, అజ్మీర్ స్టేషన్ల మీదుగా వెళ్తుందని పేర్కొన్నారు.

చీనీ టన్ను రూ.17 వేలు

అనంతపురం రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి):అనంత వ్యవసాయ మార్కెట్లో సోమవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.17వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరి ధర రూ.13వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 19టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

క్రైం కార్నర్

కూలీల ఆటోను ఢీకొట్టిన లారీ

● 14 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం



క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న టీడీపీ అధికార ప్రతినిధి శ్రీధర్‌బాబు

బుక్కరాయసముద్రం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద ఆదివారం రాత్రి ఆటోను లారీ ఢీ కొనడంతో 14 మంది కూలీలు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, బాధితులు తెలిపిన మేరకు.. కొర్రపాడు ఎస్సీ కాలనీకి చెందిన గృహ నిర్మాణ కూలీలు అనంతపురం పట్టణంలో ఆదివారం సాయంత్రం ఓ ఇంటి నిర్మాణం పనికి వెళ్లారు. పని ముగించుకుని ఆటోలో ఇంటికి బయల్దేరారు. తాడిపత్రి వైపు నుంచి అతి వేగంగా వస్తున్న లారీ రెడ్డిపల్లి వద్ద ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పవన్, లక్ష్మన్న వెంకటేశు, లక్ష్మీనారాయణ, కాంచన, రామరాజు, గోపాల్, శ్రావణి, లక్ష్మీదేవి, రోగోడు, జానకితో పాటు మరి కొందరు గాయపడ్డారు. వీరిలో పవన్, లక్ష్మన్న పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు అనంతపురం సర్వజన అస్పత్రిలో చికిత్సపొందుతున్న వారిని పరామర్శించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారికి ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ సంఘటనపై ఆరాతీసి పరిస్థితి విషమంగా ఉన్నవారిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. వారి చికిత్స కోసం అయ్యే ఖర్చు తానే భరిస్తానని తెలిపారు. ఈ ఘటనపై బుక్కరాయ సముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మన్ మృతి



రమేష్ (ఫైల్)

హిందూపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తూమకుంట పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమ వద్ద విద్యుదాఘాతంతో సచివాలయ లైన్‌మన్ రమేష్(35) మృతిచెందాడు. ఎల్‌సీ తీసుకుని విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విద్యుత్ సరఫరా కావడంతో మృతిచెందాడా, లేక పరిశ్రమలో ఉన్న జనరేటర్ విద్యుత్ రివర్స్ రావడంతో మృతిచెందాడా అన్న విషయం తెలియాల్సి ఉందని అప్‌గ్రేడ్ పోలీసులు అన్నారు. మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రమేష్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. పారిశ్రామికవాడకు ప్రత్యేకంగా లైన్‌మన్ ఉంటారు. కానీ సచివాలయ లైన్‌మన్ చేత పరిశ్రమలో మరమ్మతులు ఎందుకు చేయించాల్సి వచ్చిందో తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో టీచర్లకు గాయాలు

ఉరవకొండ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపిడి సమీపంలో ద్విచక్రవాహనం బోల్తా పడి ఇద్దరు ఉపాధ్యాయులు గాయపడ్డారు. ఇంద్రావతి, మోపిడి పాఠశాలలో పని చేస్తున్న రవి, రామన్న అనే ఉపాధ్యాయులు ఎస్‌ఏ-1 ప్రశ్నాపత్రాల కోసం ఆమిద్యాలకు ద్విచక్రవాహనంపై వెళ్లి, తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. కుక్క అడ్డం రావడంతో ద్విచక్రవాహనం అదుపు తప్పి, బోల్తా పడింది. దీంతో ఇద్దరికీ గాయాలు అయ్యాయి. వారిని 108లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మూడు కిలోల గంజాయి స్వాధీనం

● 14 మంది అరెస్ట్



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐ

ముదిగుబ్బ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయించే ముఠా సభ్యులు, సేవించే వారు మొత్తం 14 మందిని అరెస్ట్ చేసినట్లు ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ వెల్లడించారు. సోమవారం ముదిగుబ్బ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ శివరాముడుతో కలిసి డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. ముదిగుబ్బ సీఐ శివరాముడు ఆధ్వర్యంలో గంజాయి వ్యాపారం చేస్తున్న ఆరుగురు వ్యక్తులు, సేవించే ఆరుగురు వ్యక్తులు, మరో ఇద్దరు మైనర్లను ముదిగుబ్బ గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ పక్కన అరెస్ట్ చేశారని తెలిపారు. వారి నుంచి మూడు కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరందరిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ భువనేశ్వరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

షెక్షావలి కుటుంబాన్ని ఆదుకుంటాం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



పాడె మోస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్

బెళుగుప్ప, నవంబరు10(ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో మృతి చెందిన టీడీపీ దూదేకుల సాధికార కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్, రిటైర్డ్ ఎస్పీ పి. షెక్షావలి(66) కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. షెక్షావలి ఆదివారం రాత్రి తన స్వగ్రామం శ్రీ రంగాపురంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వెంకటశివుడు యాదవ్ ఆయన గ్రామానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతదేహంపై టీడీపీ జెండా కప్పి, పాడె మోశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, టీడీపీ నాయకులు పెద్ద తిప్పయ్య, ఉమర్ ముక్తార్, పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీర, దూదేకుల సంఘం అధ్యక్షుడు మస్తాన్ వలి, దూదేకుల సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

6న ఉచిత కృత్రిమ అవయవాల అమరిక

బెంగళూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): 'భగవాన్ మహావీర్ జైన్ వికలాంగ్ సహాయ సమితి' ఏటా బెంగళూరులో ఉచితంగా కృత్రిమ అవయవాల అమరిక శిబిరం నిర్వహిస్తోంది. అందులో భాగంగానే రానున్న డిసెంబరు 6వతేదీ శనివారం బెంగళూరు నగరం జయనగర్ పరిధిలోని అశోక్‌పిల్లర్ సమీపాన ఉండే మహావీర్ అగ్రసేన్ భవన్‌లో శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా శిబిరం కొనసాగుతుందన్నారు. కృత్రిమంగా ఎటువంటి అవయవాలు అవసరమైనా వారికి అవసరమైన కొలతల ప్రకారం సమకూరుస్తామని నిర్వాహకులు తెలిపారు. శిబిరం బెంగళూరులో నిర్వహించినా సమీపంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల పరిధికి చెందినవారు పాల్గొనవచ్చునన్నారు. కృత్రిమ అవయవాలు అమరిక ప్రక్రియ పూర్తిగా ఉచితమని ఎవరూ ఎటువంటి సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సాధ్యమైనంత త్వరగా శిబిరానికి చేరుకోవడం ద్వారా ముందుగా పరికరాలు పొందే వెసలుబాటు ఉందన్నారు. ఎటువంటి సందేహాలు, సలహాలకైనా సందీప్ పొద్దార్ 8792288404 రింకేష్ బరోలియా 9886521885ను సంప్రదించవచ్చని వారు ప్రకటనలో తెలిపారు.

రైల్వే సమస్యలను పరిష్కరించండి

● డీఆర్‌ఎంను కలిసిన ఎంపీ అంబికా, ఎమ్మెల్యే గుమ్మనూరు



డీఆర్‌ఎంతో చర్చిస్తున్న ఎంపీ అంబికా, ఎమ్మెల్యే గుమ్మనూరు

గుంతకల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రైల్వే డివిజన్ పరిధిలోని గుంతకల్లు, అనంతపురం తదితర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్థానిక డీఆర్‌ఎం సీఎస్ గుప్తాతో చర్చించారు. సోమవారం డీఆర్‌ఎం కార్యాలయానికి వెళ్లిన ఎంపీ, ఎమ్మెల్యే డివిజనల్ రైల్వే మేనేజరు చంద్రశేఖర్ గుప్తాతో భేటీ ఆయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కసాపురం రోడ్డులోని రైలు వంతెనను వెడల్పు చేయాలని, ధర్మవరం గేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి ఉన్న ప్రతిబంధకాలను తొలగించి టెండరును పిలవాలని, రోటరీ పాఠశాల వద్ద రైల్వే లైన్‌ను దాటడానికి ఆర్‌యూబీ లేదా ఫుట్ ఓవర్ వంతెనను ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలోని మదినాబాద్ వద్ద రైల్వే స్టేషన్‌లోకి వెళ్లడానికి ర్యాంప్‌ను ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారి, మున్సిపాలిటీ పరిధిలో రైల్వే లైన్లపై వంతెనలను నిర్మించాలని తెలిపారు. కల్లూరు ఆర్‌ఓబీ వద్ద వర్షపు నీరు నిలుస్తోందని, వర్షపు నీరు పడకుండా షెల్టర్‌ను నిర్మించాలని, అనంతపురంలోని రాంనగర్, ప్రసన్నాయపల్లి, మారుతీనగర్‌లో ఆర్‌యూబీలకు సంబంధించి డీపీఆర్‌లను తయారు చేయాలని కోరారు. గుంతకల్లు-మైసూరు ప్యాసింజరు రైలును ఏర్పాటు చేయాలని, అనంతపురంలో రాజధాని, తదితర ఎక్స్‌ప్రెస్‌లను నిలపాలని, అలాగే గుత్తి, రాయలచెరువు స్టేషన్లలో కొన్ని రైళ్లను నిలపాలని ప్రతిపాదించారు. డీఆర్‌ఎంతో భేటీ అయినవారిలో మున్సిపల్ కమిషనరు నయ్యాం అహ్మద్, టీడీపీ నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, కోడెల చంద్రశేఖర్, పత్తి హిమబిందు, సురేశ్ నాయుడు, అభిషేక్, తలారి మస్తానప్ప ఉన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రతిభ



ఆయూబ్‌ఖాన్

వజ్రకరూరు(ఉరవకొండ), నవంబరు 10(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయడుగా పనిచేస్తున్న ఆయూబ్‌ఖాన్ ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మాస్టర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకూ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 22 ఆసియా దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఆయూబ్‌ఖాన్ ఇండియా తరఫున 50ప్లస్ పురుషుల విభాగంలో 3 కిలో మీటర్ల స్టీపుల్ చెస్‌లో పాల్గొని 5వ స్థానం దక్కించుకున్నారు. ఆయనను వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, నరసింహారెడ్డి అభినందించారు.

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక



విద్యార్థి రాఖీని అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీ, టీచర్లు

పామిడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పి. కొండాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె. రాఖీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, పీడీ మల్లికార్జున సోమవారం తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన అండర్-17 రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో విశేష ప్రతిభను కనపరచి బంగారు పథకం సాధించారన్నారు. త్వరలో ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థి రాఖీని ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు గుత్తి విద్యార్థినులు..



విద్యార్థినులను అభినందిస్తున్నహెచ్‌ఎం, టీచర్లు

గుత్తి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం సుంకన్న తెలిపారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన 69వ క్రీడా పోటీల్లో 9వ తరగతి చదువుతున్న మంజుల రాష్ట్ర స్థాయి పోటీలో గోల్డ్ మెడల్ సాధించింది. ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడాపోటీలకు పాల్గొంటుందని తెలిపారు. లలిత అనే విద్యార్థిని వెండి పతకం సాధించింది. జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున పాల్గొంటారన్నారు. సోమవారం విద్యార్థినులను హెచ్‌ఎంతో పాటు పీడీలు సరోజ, శ్యామల, లోకేశ్వరి అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ప్రవీణ్..



డీ. హీరేహాళ్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో మండలంలోని సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రవీణ్ ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సోమలాపురంలో అతని తల్లిదండ్రులు మారేష్, సావిత్రి వ్యవసాయ కూలీలు. మారుమూల గ్రామానికి చెందిన ప్రవీణ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై ఆ గ్రామస్థులు అతని తల్లిదండ్రులను అభినందించారు.

జిల్లా తైక్వాండో క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో కోచ్‌లు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా తైక్వాండో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన జిల్లా స్థాయి తైక్వాండో క్రీడాకారుల జాబితాను ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శాంతరాజ్, రామాంజి ప్రకటించారు. సబ్‌జూనియర్ బాలురలో సత్యబ్రూస్‌లీ, గగన కృష్ణరాజులు, రీయాన్ష్, అవినాష్, చిత్ర త్రివిక్రమ్, హరి దీక్షిత్‌రెడ్డి, అనుదీప్, రిత్విక్, మోక్షదర్ రెడ్డి, అరుణ్, షాకీర్, జైన్‌రెడ్డి, అలెగ్జాండర్, భరత్, గోకుల్ కృష్ణ, శ్రీరామ్, రణ్‌ధీర్‌రెడ్డి, వశీష్, హితేష్‌రానా ఎంపికయ్యారు. బాలికల్లో దీక్షిక, నందిక, మహాలక్ష్మి, అర్షియా, అస్పియా ఇమాని, అక్షయ, చైత్ర, తేజస్వి, నిషిత, మహా, మోక్షిక, శ్రీవెన్నెల, నిర్మల, మయాన్ని, ఉమామహేశ్వరి, కీర్తి, వసీఫా, లాస్య, లలిత, సాహిత్య, కీర్తిప్రియ, చేతన, మైత్రి, దర్శిని, భావ్యదీపా, లక్ష్య సాగర్, దీక్ష ఉన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14వతేదీ నుంచి కాకినాడలో జరిగే 39వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కోచ్‌లు తులసి వెంకటేష్, శ్రీకాంత్, యోగానంద, ప్రదీప్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

14న తుంగభద్ర నీటిపారుదల

సలహా కమిటీ సమావేశం

బళ్లారి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తుంగభద్ర నీటిపారుదల సలహా కమిటీ సమావేశం ఈ నెల 14న బెంగళూరులో జరగనుందని కమిటీ అధ్యక్షుడు శివరాజ్ తంగడిగె సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగభద్ర జలాశయంలో నీటి లభ్యత, ప్రస్తుతం డ్యాంలో నీటి నిల్వ, తుంగభద్ర డ్యాం నుంచి రబీకి నీరు వదిలేది, లేనిది నూతన క్రస్ట్ గేట్ల ఏర్పాటుపై సమావేశంలో చర్చిస్తామన్నారు. సమావేశం బెంగళూరులోని విధానసౌధ 3వ అంతస్తులోని జలమండలి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జలవనరుల శాఖ మంత్రి, డీసీఎం డీకే శివకుమార్, నీటిపారుదల సలహా కమిటీ అధ్యక్షుడు శివరాజ్ తంగడగి. ఇంజనీర్లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారని వారు తెలిపారు.

13న జాబ్ మేళా

అనంతపురం అర్బన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు సీల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఉద్యోగాల కోసం ఈనెల 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పల్లవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం కోర్టు రోడ్డులోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో ఈనెల 13న ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళా ఉంటుందన్నారు. సీల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌లో అనంత, శ్రీసత్యసాయి జిల్లాలో అసిస్టెంట్ సేల్స్‌మెన్‌గా పనిచేసేందుకు పదోతరగతి, ఆపైన విద్యార్హత కలిగి, 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువత అర్హులన్నారు. ఔత్సాహికులు బయోడేటాతోపాటు విద్యార్హతలకు సంబంధించి ఒరిజినల్, జిరాక్స్ ప్రతులు, ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డులను తీసుకుని హాజరు కావాలన్నారు.

పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల విలీనం

● పైలెట్ ప్రాజెక్టులుగా మడకశిర, కళ్యాణదుర్గం ఎంపిక

మడకశిర రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేస్తున్నట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లాలోని మడకశిర, అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసినట్లు వివరించారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. మడకశిర మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పిల్లల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత శిక్షణ

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రూడ్‌సెట్‌లో ఈనెల 22వతేదీ నుంచి ఉచితంగా మహిళలకు బ్యూటీ పార్లర్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. 18-45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి రేషన్, ఆధార్‌కార్డు కలిగిన ఉమ్మడి జిల్లా నిరుద్యోగ మహిళలు అర్హులని పేర్కొన్నారు. 30 రోజులపాటు సాగే శిక్షణా కాలంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఎస్‌కేయూ సమీపంలోని రూడ్‌సెట్ సంస్థ కార్యాలయలో నేరుగా లేదా సెల్ నంబరు 9618876060ను సంప్రదించాలని కోరారు.

అమరావతి నుంచి కార్యకలాపాలు

● ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు10(ఆంధ్రజ్యోతి): బ్యాంకుల విలీనం తరువాత రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసిన ప్రధాన కార్యాలయం నుంచి కార్యకలాపాలు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లాకు వచ్చిన ఆయనతోపాటు జనరల్ మేనేజర్లు స్థానిక కేఎస్‌ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం జడ్పీ హాలులో ఏర్పాటు చేసిన మేనేజర్ల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడే పరిష్కరించి ఖాతాదారులను సంతృప్తి పరచాలని సూచించారు. ఇటీవల జరిగిన బ్యాంకుల విలీనం తరువాత రాజధాని అమరావతి నుంచి ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసి... కార్యకలాపాలు సాగిస్తున్నామని తెలిపారు. అనంతరం రుణ గ్రహీతలకు వాహనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీదేవి, కాలేజీ ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ వేణుగోపాల్, బ్యాంకు చీఫ్ మేనేజర్లు, సీనియర్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



కేఎస్‌ఆర్ కళాశాలలో మొక్క నాటుతున్న చైర్మన్ ప్రమోద్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

కుష్ఠు వ్యాధి గుర్తింపులో భాగస్వాములవ్వాలి

● అధికారులకు కలెక్టర్ ఆనంద్ ఆదేశం

అనంతపురం వైద్యం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధి నివారణలో భాగంగా చేపట్టిన వ్యాధి నిర్ధారణ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులందరూ భాగస్వాములవ్వాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. కుష్ఠు వ్యాధి నివారణపై సోమవారం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికెళ్లి ప్రతి వ్యక్తికి కుష్ఠు వ్యాధి పరీక్షలు నిర్వహించాలని, వ్యాధిసోకిన వారిని గుర్తించి తగిన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రాథమిక దశలో గుర్తించి వైద్యం అందిస్తే ఆరు నెలల్లో నయమవుతుందని తెలిపారు. ఈనెల 17నుంచి 30వరకు వైద్యాధికారులు ఇంటింటికెళ్లి సర్వేచేయాలని ఆదేశించారు. పాఠశాలలు, సంక్షేమశాఖ వసతి గృహాల విద్యార్థులకు పరీక్షలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీ దేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జయలక్ష్మి, డీఎన్‌ఎంఓ డాక్టర్ గంగాధర్‌రెడ్డి, పీఎంఓ నాగన్న, డీపీఎంఓ రామదాసు, ప్రసాద్‌తో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు.

గోరంట్లలో రామరాయల శాసనం



రామరాయల శాసనం గురించి వివరిస్తున్న చరిత్రకారుడు మైనాస్వామి

గోరంట్ల, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): స్థానిక మాధవరాయ ఆలయంలో విజయనగర రాజ్యానికి చెందిన రామరాయలు 1559 వేయించిన శాసనాన్ని గుర్తించినట్లు చరిత్రకారుడు మైనాస్వామి సోమవారం తెలిపారు. ఆలయం ముఖమండపం దక్షిణద్వారం పక్కన 9అడుగుల పొడవు, మూడున్నర అడుగు వెడల్పు గల పెద్ద తెలుగు దాన శాసనాన్ని గుర్తించినట్లు చెప్పారు. మాధవరాయ ఆలయంలో నిత్యపూజలు, కైంకర్యాలు జరగడం కోసం రామరాయలు శక సంవత్సరం 1481 అంటే ఆంగ్ల సంవత్సరం 1559 జూన్‌లో గోరంట్ల పరిసరాల్లోని భూములను దానం చేసినట్లు శాసనంలో పొందుపరిచారని వివరించారు. శాసనం పైభాగాన ఆంజనేయస్వామి శిల్పం నమస్కార ముద్రలో ఉత్తరంగా ఉంది. విజయనగరాన్ని (నేటి హంపి) విద్యానగరంగా, గోరంట్లను మాత్రం గోరంట్ల అని శాసనంలో స్పష్టంగా రాశారని మైనాస్వామి తెలిపారు.

పలువురికి డైరెక్టర్ పదవులు



మైనార్టీ కమిషన్ డైరెక్టర్ షఫీవుల్లా



ఉప్పర సగర కార్పొరేషన్ డైరెక్టర్‌గా మణిప్రియ

పుట్టపర్తి రూరల్/హిందూపురం, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. సత్యసాయి జిల్లాకు చెందిన మరో ముగ్గురికి అవకాశం కల్పించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టరుగా హిందూపురానికి చెందిన షఫీవుల్లాను (టీడీపీ), ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టరుగా పుట్టపర్తికి చెందిన దాడెం నారపరెడ్డి (టీడీపీ), ఆంధ్రప్రదేశ్ సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా హిందూపురానికి చెందిన దలవటం మణిప్రియ (జనసేన)ను నియమించింది. ఆర్‌ఎంఎస్ షఫీవుల్లాను టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, నాయకులు వెంకటేష్, అమర్నాథ్, అన్వర్ అభినందించారు. మణిప్రియను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ అభినందించారు.



ఆర్‌ఎంఎస్ షఫీని సన్మానిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు, నాయకులు

ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆనంద్‌రాజ్



కణేకల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన యు. ఆనంద్‌రాజ్ రాష్ట్ర సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు ఆనంద్‌రాజ్ తెలిపారు. తనను డైరెక్టర్‌గా ఎంపిక చేసినందుకు విప్ కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వానికి ఆనంద్‌రాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

కావలెను
హాస్పిటల్ నందు పని చేయుటకు అమ్మాయిలు, రిసెప్షనిస్ట్ కావలెను.
సంప్రదించండి : 7399442222
AJA-Krishna

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్‌క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్‌డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ.సంప్ర॥7382114647
AJA- 257552

ఆంధ్రజ్యోతి
ద్వారా మిమ్ములను అభిమానించే వారికి శ్రేయోభిలాషులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి.
Advertisements
జన్మదిన వేడుకలు | వివాహ శుభాకాంక్షలు
విదేశీయాన శుభాకాంక్షలు | స్వదేశాగమన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి.
యాడ్స్ డిపార్ట్‌మెంట్ : 99854 10956, 99854 11165
అనంతపురం : 99854 11179, 99854 01208
99854 01251, 77804 27767, 99854 03749
గుంతకల్లు : 89195 18075
హిందూపురం : 97036 18698
లేదా మీ సమీప ఆంధ్రజ్యోతి ఏజెంటును సంప్రదించండి.

మర్తాడు రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం వీడాలి

- లేకపోతే ఉద్యమిస్తాం
- రాయలసీమ రైతు సంఘం హెచ్చరిక



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నరైతు సంఘం నాయకులు

గార్లదిన్నె, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మర్తాడు-కోటంక రోడ్డు నిర్మాణంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వీడి పనులను వెంటనే ప్రారంభించాలని రాయలసీమ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆటో కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గార్లదిన్నె సమీపంలోని మర్తాడు క్రాస్ నుంచి కోటంక వరకు ఉన్న రోడ్డు పూర్తి గుంతలమయమైందన్నారు. ప్రయాణించాలంటే వాహనదారులు.. ప్రయాణికులు నరకం చూస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా మర్తాడు-కోటంక రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని వాపోయారు. అధికారులకు, పాలకులకు పలుమార్లు విన్నవించినా అదిగో...ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఇటీవల రూ.25 లక్షలతో కేవలం 600 మీటర్ల వరకే రోడ్డు వేస్తామని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైన స్పందించి మర్తాడు క్రాస్ నుంచి కోటంక వరకు రోడ్డు మంజూరు చేసి తక్షణమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ బండారు ఈరమ్మకు, ఎంపీడీఓ యోగానందరెడ్డికి అందజేశారు. ధర్నాలో నాయకులు వెంకట్రామిరెడ్డి, సుబ్బయ్య, షెక్షావలి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తుల పంపిణీ



పంపిణీ చేసిన క్రీడా దుస్తులతో విద్యార్థులు

రామగిరి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుంటిమద్ది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పలువురు విద్యార్థులకు కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ క్రీడాదుస్తులను వితరణ చేశారు. వీటిని సోమవారం హెచ్ఎం అనంత పద్మనాభం, పీడీ చిత్రా ఓబులేశు విద్యార్థులకు అందజేశారు. సీఐ కూడా ఖోఖో జాతీయస్థాయి క్రీడాకారుడు కావడంతో విద్యార్థులు పడే ఇబ్బందులు గుర్తించి 20 జతల క్రీడాదుస్తులను అందజేశారు. ఆయనకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్‌కమిటీ చైర్మన్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరిపురంలో పశు వైద్యశిబిరం

రామగిరి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీహరిపురంలో గల పశువైద్యకేంద్రంలో సోమవారం పశుగర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతపురం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ వెంకటేశ్, పశువైద్యులు శ్రీకాంత్, స్వర్ణలత, మౌలాలి, ఎస్ఆర్ఐ రాజగోపాల్, ఎస్ఎంటీ ఇందిర పాడి రైతులకు పశుపోషణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తర్వాత దాదాపు 59 పశువులకు గర్భకోశ చికిత్సలు చేశారు. రంగయ్య మాట్లాడుతూ.. పశువైద్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు సూచించారు.

పంచాయతీ కార్మికుల సమ్మె విరమణ

నార్పల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోరుతూ నార్పల మేజర్ పంచాయతీ కార్మికులు నాలుగు రోజులుగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద టెంటు వేసి సమ్మెకు దిగారు. ఈ క్రమంలో పారిశుధ్య సమస్యలు తలెత్తడంతో .. సోమవారం మధ్యాహ్నం ఎంపీడీఓ మమతాదేవి, పంచాయతీ సర్పంచ్ మన్నిల సుప్రియ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్దన్, ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి శ్యామల కలిసి పంచాయతీ కార్మిక సంఘం నాయకులతో చర్చించారు. అనంతరం చర్చలు సఫలం కావడంలో కార్మికుల వద్దకు ఎంపీడీఓ మమతాదేవి వచ్చి సమ్మెను విరమించాలని కోరారు. నేటి నుంచి యథావిధిగా విధులకు హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు బాలాజీ నాయక్, శ్రీనివాసులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం పోస్టర్ల విడుదల

శింగనమల, నవంబరు10(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ తలపెట్టి ప్రజా ఉద్యమం తలపెట్టింది. ఇందుకు సంబంధించిన పోస్టర్లను మండలకేంద్రంలో సోమవారం వైసీపీ నాయకులు విడుదల చేశారు. స్థానిక ఆత్మారామస్వామి ఆలయం వద్ద పార్టీ మండల కన్వీనర్ పూల ప్రసాద్, రైతు విభాగం రాష్ట్ర నాయకుడు తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి తదితరులు పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. 12వ తేదీన జరిగే ప్రజాఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు నారాయణ, భాస్కర్‌రెడ్డి, బంగారు అలీబాషా, అబ్దుల్లా, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సుల తనిఖీ గడువు పొడిగించాలి



రవాణా శాఖ జిల్లా ఉపకమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు

అనంతపురం టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల బస్సుల తనిఖీల గడువును పొడిగించాలని ఆ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం రవాణాశాఖ జిల్లా ఉపకమిషనర్ వీర్రాజును చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రవాణా శాఖ అధికారులు తనిఖీలకు సంబంధించి నవంబరు 15ను తుది గడువుగా పరిగణించకుండా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కొంత సమయం కేటాయించాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, కమిషనర్‌లకు విన్నవించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి తనిఖీలకు సంబంధించి ఈనెల 15ను తుదిగడువుగా కాకుండా మరికొన్నిరోజులు గడువు పెంచాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.







కాటిగాని కాలవ, కక్కలపల్లి గ్రామాల సమీపంలో రోడ్డుపై పడిన గుంతలు

కక్కలపల్లి రోడ్డు..
మళ్లీ గుంతలమయం

- ఏడాది కూడా పూర్తి కాకనే దెబ్బతిన్న ప్యాచ్‌లు
- కక్కలపల్లి క్రాస్ నుంచి కాటిగానికాలువ వరకు ఇదే దుస్థితి
- ఆయా గ్రామస్థులకు తప్పని ప్రయాణ కష్టాలు

అనంతపురంరూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కక్కలపల్లి నుంచి కాటిగానికాలువకు వెళ్లే ప్రధాన రోడ్డు మళ్లీ గుంతలయమంగా మారి అధ్వానంగా తయారైంది. అడుగడుగునా పెద్దఎత్తున గుంతలు పడడంతో ఆయా గ్రామస్థులకు ప్రయాణకష్టాలు తప్పడం లేదు. గత ఏడాది ఆ రోడ్డులో గుంతల ను పూడుస్తూ ప్యాచ్‌వర్కులు చేశారు. అయితే వాహనాల రాకపోకలకు, వర్షాలకు ఏడాది కూడా పూర్తి కాకుండానే ప్యాచ్‌లు లేచిపోవడంతో దారి పొడవునా గుంతలు కనిపిస్తున్నాయి. దీంతో ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

తప్పని ప్రయాణ కష్టాలు..

తీవ్ర గుంతలమయంగా ఉన్న ఈ రోడ్డుకు గత ఏడాది డిసెంబరులో జాతీయ రహదారిలోని కక్కలపల్లి క్రాస్ నుంచి కాటిగాని కాలువ మీదుగా రాప్తాడు మండలం వరిమడుగు గ్రామం వరకు ప్యాచ్‌వర్కులు చేశారు. 20కిలోమీటర్లకుపైగా రూ.40లక్షల వ్యయంతో ఈ పనులు జరిగాయి. అంతవరకు బాగానే ఉంది. అయితే ప్రస్తుతం ఆ ప్యాచ్‌లు చాలా వరకు లేచిపోయి రోడ్డు మళ్లీ గుంతలమయంగా మారింది. మరీ ముఖ్యంగా కక్కలపల్లి క్రాస్ నుంచి కక్కలపల్లి ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డు అధ్వానంగా మారింది. స్థానికంగా టమోటా మార్కెట్ ఉండటంతో భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. ఈక్రమంలో పూర్తిగా దెబ్బతినింది. వాహనారాకపోకలకు, వర్షాలకు ప్యాచ్‌లు లేచిపోవడంతో పెద్ద గుంతలు కనిపిస్తున్నాయి. కక్కలపల్లి దాటిన తరువాత కాటిగానికాలువ గ్రామ చివరి వరకు ఇదేవిధంగా కనిపిస్తోంది. దీంతో ఆయా గ్రామస్థులకు ప్రయాణ కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. దీంతో ప్యాచ్‌లు వేయడం వలన ఉపయోగం లేదన్న అభిప్రాయాలు ప్రజలనుంచి వ్యక్తమవుతున్నాయి. ఎంత నాణ్యతతో ప్యాచ్‌లు వేసినా వాహనాల రాకపోకలకు, వర్షానికి అవి నిలవడం లేదని అంటున్నారు. కొత్తగా రోడ్డు వేస్తేనే ప్రయోజనం ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్యాచ్‌లు పోలేదు.. కొత్త గుంతలు పడ్డాయి..

ఇటీవల రోడ్డు గుండా మా అధికారులతో పర్యటించాం. గత ఏడాది వేసిన ప్యాచ్చులు ఎక్కడా పోలేదు. అయితే వర్షాలకు, వాహనాలరాకపోకల కారణంగా కొత్తగా కొన్ని చోట్ల రోడ్డు దెబ్బతిని గుంతలు పడ్డాయి. ఆమేరకు రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదించాం.

-బాల కాటమయ్య, డీఈ, ఆర్అండ్‌బీ

ఎన్టీఆర్‌తోనే తెలుగు సినిమాకు ప్రపంచస్థాయి గుర్తింపు

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- ఘనంగా ఎన్టీఆర్ సాంస్కృతిక ఉత్సవాలు



ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ అంబికా, డీఆర్ఓ మలోల



పాటలు పాడుతున్న డీఆర్ఓ

అనంతపురం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినీ రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన మహనీయుడు దివంగత నందమూరి తారక రామారావు అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ అకాడమీ, నటరాజ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని అనంతపురం క్లబ్‌లో ఎన్టీఆర్ సాంస్కృతికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ అనంతపురం పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎంపీతో పాటు డీఆర్ఓ మలోల ముఖ్యఅతిథులుగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రపంచం గుర్తించదగ్గ స్థాయిలో తనదైన శైలి నటనతో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా పేరుగడించారన్నారు. అటువంటి మహనీయుడి జయంతి నేపథ్యంలో సాంస్కృతికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకుడు బెస్త నారాయణస్వామిని ఎంపీ సత్కరించారు. తదనంతరం డీఆర్ఓ మలోలతోపాటు కళాకారులు ఎన్టీఆర్ చిత్రాల్లోని పాటలు పాడి అలరించారు. అలాగే పలువురు కళాకారులు నాటకాలతో, చిన్నారుల నృత్యాలతో సాంస్కృతికోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. టీడీపీ నాయకురాలు చరిత, సుధాకర్, ఆదిశేషు, రామయ్య, శ్రీదేవి భరత్ పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలు చేపట్టాలని వినతి

నార్పల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నార్పల మేజర్ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున, తొలగించేవారు లేక రోడ్లపై చెత్త పేరుకుపోయిందని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కావున పారిశుధ్య చర్యలు చేపట్టాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్, మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి, నాయకులు నాగరాజు, పెద్దక్క, నారాయణప్ప, శివశంకర్, పెద్దన్న పాల్గొన్నారు.

ఏడీసీసీబీ చైర్మన్ ఆర్థిక సాయం

గార్లదిన్నె, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముంటిమడుగు గ్రామంలో బోయ రమాదేవి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏడీసీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి సోమవారం ఆమె కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. అలాగే రూ.10 వేల ఆర్థికసాయాన్ని స్థానిక టీడీపీ నాయకుల అందజేశారు. సర్పంచ్ నారపరెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు గణేష్, భాస్కర్ నాయుడు, బాబయ్య, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆ కళాశాలలపై చర్యలు తీసుకోండి'

అనంతపురం రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న జేఎన్‌టీయూ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆమేరకు సోమవారం జేఎన్‌టీయూఏ రిజిస్ట్రార్ కృష్ణయ్యను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులకు టీసీ, మార్కుల మెమోలు ఇతరత్రా సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు విడుదల కాలేదని, సొంత డబ్బులు కట్టి మీకు కావాల్సిన పత్రాలు తీసుకెళ్లాలని ఆయా కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు డబ్బులు కట్టలేక ఇబ్బందులక గురవుతున్నారన్నారు. ఈ క్రమంలో వారు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. బిల్డింగ్ ఫీజు, ల్యాబ్ ఫీజు, డొనేషన్ల పేర్లతో అక్రమంగా డబ్బులు వసూలు చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏఎంసీలో పీజీఆర్ఎస్‌కు 9 వినతులు



వినతులు స్వీకరిస్తున్న ఏఎంసీ డిప్యూటీ కమిషనర్, ఎస్ఈ

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక నగర పాలక సంస్థలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ 9 వినతిపత్రాలు అందజేశారు. ఏఎంసీ డిప్యూటీ కమిషనర్ పావని, ఎస్ఈ రాజశేఖర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పందుల పెంపకం పేరుతో నగరపాలక సంస్థ ఇంజనీర్లు రూ.లక్షలు దోపిడీ చేశారని, న్యాయం చేయాలని ఎరుకుల వీరాంజినేయులు వినతి పత్రం అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పందుల పెంపకం పేరుతో ఉప్పరపల్లి గ్రామ సమీపంలో సర్వే నంబరు 18.6లో రెండున్నర ఎకరా భూమిని కేటాయించారని, అయితే ఆ స్థలంలో మౌలిక వసతుల అభివృద్ధి పేరుతో రూ.10లక్షలకుపైగా నగరపాలక సంస్థ ఇంజనీర్లు దోపిడీ చేశారని బాధితుడు ఎరుకుల వీరాంజనేయులు వాపోయారు. అభివృద్ధి పేరుతో నిధులు కాజేసిన ఇంజనీర్ల నుంచి మొత్తాన్ని రికవరీ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. అలాగే పాతూరు 8వ, 2వ డివిజన్‌లలో పారిశుధ్యం మెరుగుపరచాలని, మంచినీరు సరఫరా చేయాలని శిరిశాల భాస్కర్, కుళ్ళాయప్పలు వినతిపత్రాలు ఇచ్చారు.

శివోహం

- శివాలయాల్లో ఘనంగా మూడో సోమవార కార్తీక పూజలు
- పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు
- ఆలయాల ఆవరణలలో భక్తిశ్రద్ధలతో దీపారాధన



మొదటిరోడ్డులో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితుడు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

అనంతపురంటౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని నగరంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. వేకువజామునే అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణలు, ప్రత్యేకపూజలు, బిల్వార్చనలు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఆలయాల ప్రాంగణాల్లో కార్తీకదీపాలు వెలిగించి ముక్కంటిని దర్శించుకున్నారు. అదేవిధంగా సాయంత్ర వేళలోనూ భారీగా తరలివచ్చారు. మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హెచ్చెల్సీ కాలనీలోని మంజునాథస్వామి ఆలయం, ఆరో రోడ్డులోని అమృతలింగేశ్వర ఆల యం, శారదానగర్‌లోని శృంగేరి శంకరమఠం, పా తూరులోని పురాతన విరూపాక్షేశ్వర ఆలయం, బెంగళూరు రోడ్డులోని శివకోటి ఆలయంతో పాటు మూడోరోడ్డులోని షిర్డీసాయిబాబా, హౌసింగ్‌బోర్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయాల ఆవరణలో గల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.







ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

గ్రీవెన్స్‌కు ముగ్గురే అధికారులు



అధికారులు లేక వెలవెలబోతున్న గ్రీవెన్స్

రామగిరి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు కేవలం ముగ్గురు అధికారులు మాత్రమే హాజరయ్యారు. మిగతా వారు డుమ్మాకొట్టారు. మండలస్థాయి అధికారులందరూ తప్పని సరిగా పాల్గొనాల్సి ఉండగా కేవలం తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ గంగావతి, ఉపాధిహామీ ఏపీఎం మాత్రమే హాజరయ్యారు. మిగిలిన అధికారులు 11గంటలు దాటినా ఎవరు హాజరు కాలేదు. ప్రతి వారమూ ఇదే పరిస్థితి నెలకొంటోందని పలువురు ప్రజలు వాపోయారు. ఇక్కడ అధికారులు సక్రమంగా ఉండటంలేదని జిల్లా కార్యాలయాలకు వెళ్లి ఫిర్యాదులు ఇస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం లేని మహిళ మృతి

చెన్నేకొత్తపల్లి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి):మండలకేంద్ర సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం లేని మహిళ మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. మతిస్థిమితం లేని మహిళ జాతీయ రహదారిని దాటుతుండగా అనంతపురం నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న కేఎస్ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే 108 వాహనంలో అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆమెను హరియాణా రాష్ట్రం గెజ్జూరు జిల్లాకు చెందిన రమానెవర్(42)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియరాలేదు.

'ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలి'



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

శింగనమల, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.చిన్నప్పయాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలు మొంథా తుఫాన్ కారణంగా తడిసిపోవడంతో మార్కెట్లో ధర తగ్గిపోయిందన్నారు. కావున ప్రభుత్వమే గిట్టుబాటుధర కల్పించి కొనుగోలు చేయాలని కోరారు. వేరుశనగను క్వింటా రూ.10వేలు, మొక్కజొన్న క్వింటా రూ.2500, పత్తి పంట క్వింటా రూ12వేల తో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శేషారెడ్డికి వినతి పత్రం అందజేశారు. నాయకులు మధుయాదవ్, నేసేమధు, చికెన్‌బాషా, నారప్ప, ఓబుళపతి, తదితరులు పాలొన్నారు.

చిన్నంపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

అనంతపురం రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నంపల్లి గ్రామంలో సోమవారం కురుగుంట ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంపు నిర్వహించారు. వారంరోజుల పాటు జరగనున్న ఈ క్యాంపులో భాగంగా మొదటి రోజు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచు శివశంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు నాగరమ్మ, శ్వేత, సుధ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పంపిణీ ప్రారంభం



అన్నప్రసాదం స్వీకరిస్తున్న మాలధారులు

అనంతపురం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మొదటిరోడ్డులోని కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో మాలధారుల కోసం అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. అన్నప్రసాద పంపిణీ కమిటీ ప్రతినిధులు గంగన లక్ష్మీరెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ అన్న ప్రసాద పంపిణీని ప్రారంభించారు. అనంతరం వివిధ మాలధారులు దాదాపు 250 మంది పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

స్వదేశీ ఉత్పత్తులనే వినియోగిద్దాం



స్టిక్కర్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

యాడికి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): స్వదేశీ చేతివృత్తిదారుల ఉత్పత్తులనే అందరూ వినియోగించి.. వారిని ప్రోత్సహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకాల్‌రెడ్డి సూచించారు. సోమవారం యాడికిలో బీజేపీ నాయకులు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వదేశీ ఉత్పత్తులని ప్రతి ఒక్కరూ వినియోగించడం వల్ల మనదేశ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చెందుతుందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, శేషానందరెడ్డి, రంగనాయకులు మండల కన్వీనర్ రాజశేఖర్, నాయకులు గంగాధర్, చౌడయ్య, జగదీష్ పాల్గొన్నారు.

బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలి



నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

గుంతకల్లుటౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ వర్కర్లుగా పనిచేస్తూ రిటైర్డ్ అయిన, మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సీఐటీయూ, ఏఐటీయూసీ, మున్సిపాల్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అలాగే పారిశుధ్య కార్మికులకు బకాయి ఉన్న నాలుగు నెలలు జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాకేనాగరాజు, ఈశ్వరయ్య, నరసయ్య, నరసయ్య, జగదీష్, రంగనాయకులు, చిన్నకొండయ్య, నాగరాజు, దాసు పాల్గొన్నారు.

నెట్టికంటి ఆలయంలో పంచామృతాభిషేకం



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చకులు

గుంతకల్లుటౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం పునర్వసు తిరునక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.

యాడికిని కరువు మండలంగా ప్రకటించాలి

యాడికి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): యాడికిని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తహసీల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇందులో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడుయాదవ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓబులరెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

గుత్తి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ పుణ్యవతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐమండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు, నాయకులు నరసింహయ్య, వెంకటరాముడు, రామకృష్ణ, మహమ్మదీయ, సురేష్ పాల్గొన్నారు.

పరిపాలన అధికారిగా కృష్ణానాయక్



బెళుగుప్ప, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీఓ కార్యాలయంలో పరిపాలన అధికారిగా కృష్ణానాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఉరవకొండ ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతి, బదిలీపై ఇక్కడికి వచ్చారు.

అధికారుల డుమ్మా

పుట్లూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి 18 శాఖల అధికారులు రావాల్సి ఉండగా.. కేవలం ముగ్గురు మాత్రమే హాజరయ్యారు.డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేవలం హౌసింగ్ ఏఈ, ఐకెపీ ఏపీఎం, ఉపాధిహామీ పథకం ఏపీఓ మాత్రమే హాజరయ్యారు.

సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక



క్రీడాకారుడిని సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

గుత్తి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న మహమ్మద్ ఆసిఫ్ ఎస్కే యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల సీఈఓ శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని అభినందించారు. గుంతకల్లులో ఎస్ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి ఫుట్‌బాల్ పోటీలో ప్రతిభ కనబరిచాడు. ఈ మేరకు ఎస్కే యూనివర్శిటీ జట్టుకు ఎంపికయ్యాడు. కేరళలో కాలికట్ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్‌జోన్ యూనివర్సిటీ క్రీడల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, పీఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పనిచేయని కంప్యూటర్లు

పెద్దవడుగూరు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక సచివాలయం-1 కేంద్రంలోని రెండు కంప్యూటర్లు వారం రోజులు పనిచేయడం లేదు. అధికారులు వాటిని రిపేరీ చేయించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో ఆన్‌లైన్ సేవలు ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆదర్శ హాస్టల్‌లో నీటి కష్టాలు

- తాగు, నిత్యావసరాలకు నీరులేక బాలికల ఇబ్బందులు
- కిలో మీటర్ వెళ్లి.. తెచ్చుకుంటున్న వైనం
- పట్టించుకోని అధికారులు



గోడౌన్ నుంచి బాటిళ్లలో తాగు నీటిని తెచ్చుకుంటున్న విద్యార్థినులు





విడపనకల్లు, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌లో తాగడానికి.. నిత్యావసరాలకు నీరులేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగు నీరు, ఇతర అవసరాల నీటి కోసం కిలోమీటర్ దూరంలో ఉన్న ఎస్ఆర్‌కే కోల్డ్ స్టోరేజ్ వద్దకు వెళ్లి రోజూ తెచ్చుకుంటున్నారు. రోజూ ఒక్కో విద్యార్థి నాలుగు, ఐదు బాటిళ్లలో తాగు నీరు.. ఇతర అవసరాలకు రెండు బకెట్ల నీటిని తెచ్చుకొంటున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం ఈ విద్యార్థినులకు ఇదే తంతు. స్టోరూజ్‌లో పని చేసే ఒక్క మనిషి తప్ప... అక్కడ జన సంచారం ఉండదు. అడవిని తలపించేలా ఆ ప్రాంతం ఉంటుంది. అలాంటి ప్రాంతానికి వెళ్లి రోజూ ఈ విద్యార్థినులు నీటిని తెచ్చుకుంటున్నారు. 2025 జూన్‌లో ఈ పాఠశాల తెరచినప్పటి నుంచి ఇప్పటి వరకూ బాలికలు నీటి కోసం నిత్యం ఇలా పాట్లు పడుతూనే ఉన్నారు. అయినా ఏ ఒక్క అధికారీ ఇప్పటి వరకూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీనిపై ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శశికళను వివరణ కోరగా.. 'ఆదర్శ పాఠశాలలో బోరు నీరు వస్తుంది. ఆ నీటినే హాస్టల్ విద్యార్థులు తాగేందుకు తెప్పించి ఉంచుతాము. సెలవులు, బోరు చెడిపోయినప్పుడు తాగు నీటి సమస్య ఏర్పడింది. ఇకపై హాస్టల్‌లోనే మంచి నీటి క్యాన్లు ఏర్పాట్లు చేస్తాం. విద్యార్థులకు నీటి కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటాము.' అని అన్నారు.

ఇన్‌చార్జ్ చైర్మన్‌గా తిమ్మప్ప

కళ్యాణదుర్గం, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీ ఇన్‌చార్జ్ చైర్మన్‌గా దళిత తిమ్మప్ప నియమితులయ్యారు. ఎన్నికలు జరిగి కొత్త చైర్మన్ ఎన్నిక అయ్యే వరకు వైస్ చైర్మన్ ఆయనే ఇన్‌చార్జ్ చైర్మన్‌గా కొనసాగుతారని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలిపారు. గత మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్ గత 11 నెలల నుంచి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించకపోవడంతో ప్రభుత్వం ఆయన్ను పదవి నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం దళిత తిమ్మప్ప బాధ్యతలు చేపట్టారు. పలువురు కూటమి నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా దళిత తిమ్మప్ప మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సహకారంతోనే తనకు ఈ పదవి దక్కిందన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 15న కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



సమావేశపు ఉత్తర్వులను ఇన్‌చార్జ్ చైర్మన్‌కు అందచేస్తున్న కమిషనర్

స్వచ్ఛందంగా రోడ్డుకు మరమ్మతులు



బొమ్మనహాళ్ : రోడ్డు పనులు చేస్తున్న టీడీపీ నాయకులు

బొమ్మనహాళ్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవిందవాడలో వీధులు గుంతల మయమై.. మురుగు నీరు నిల్వ ఉంటోంది. దీంతో స్థానిక టీడీపీ నాయకులు సోమనాథ్‌గౌడ్, ఎస్‌జీ వన్నూరుస్వామి, సుంకన్న తమ సొంత డబ్బులతో ఆ వీధులను బాగు చేయడానికి చొరవ చూపారు. సోమవారం ఆ వీధి రోడ్లకు మరమ్మతులు చేశారు. పరిసరాలను శుభ్రం చేయించారు. మురుగునీరు నిల్వ లేకుండా చేశారు.

- కణేకల్లు : కొద్దిరోజుల క్రితం వేదావతి హగరిలో ప్రవహించిన బీటీపీ నీరు వల్ల రహదారి పూర్తిగా దెబ్బతింది. దీంతో దర్గాహొన్నూరులో ఉరుసుకు వెళ్లే భక్తులు ఇబ్బందులు పడేవారు. స్థానిక టీడీపీ నాయకుడు ఆనంద్‌రాజ్ తన సొంత డబ్బులతో ఆ రహదారిని బాగు చేయించారు.



కణేకల్లు : మరమ్మతులు చేస్తున్న టీడీపీ నాయకులు

గర్భిణులకు అన్నదానం

పామిడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో సోమవారం మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఎం రామాంజనేయులు గర్భిణులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ షర్మిల, సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్ రెడ్డి, హెడ్ నర్సు శివకుమారి పాల్గొన్నారు.

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

ఉరవకొండ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యా సోమవారం తనిఖీ చేశారు. ఈఎస్ శ్రీరామ్, సీఐ రవిచంద్రతో ఎక్సైజ్ నేరాలపై సమీక్ష నిర్వహించారు. బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కర్ణాటక అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. అనంతరం కర్ణాటక సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులను తనిఖీ చేశారు.

గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతిఒక్కరూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద సొంత స్థలం వారు గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ మారుతి సూచించారు. ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గుత్తిలో 102 ఏళ్ల కిందట ఏర్పాటైన ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు తన నూతన శాఖను గుంతకల్లులో ఏర్పాటు చేసింది. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో ఆ బ్యాంకును ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం ప్రారంభించారు. అనంతరం వాసవీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆ బ్యాంకు చైర్మన్ జిలాన్ బాషా అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఆర్ జితేంద్రగౌడు, కొట్రికే మధుసూదన్, టీడీపీ నాయకులు గుమ్మనూరు నారాయణ స్వామి, బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, దాసరి ప్రతాప్ నాయుడు, పత్తి హిమబిందు, మత్రునాయక్, చిప్పగిరి ప్రతాప్, ఫజులు, ట్యాంకర్ శివ పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రి, నవంబరు10(ఆంధ్రజ్యోతి): పట్టణంలో అండర్ డ్రైనేజీ కొన్నిచోట్ల బ్లాక్ కావడంతో గుజరాత్ నుంచి తెప్పించిన యంత్రంతో శుభ్రం చేసే పనులు చేపట్టారు. ఆ పనులను ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి సోమవారం పరిశీలించారు.

- చెక్కుల పంపిణీ: నియోజకవర్గంలోని 14 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.16,97,554 చెక్కులను ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు అందజేశారు.
- సమస్యలపై ఆరా: పట్టణంలోని కృష్ణాపురం 4, 5 రోడ్లలో ఎమ్మెల్యే సోమవారం పర్యటించి.. సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట ఎస్వీ రవీంద్రారెడ్డి, విజ్జి, పవన్‌కుమార్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, మల్లికార్జున, లోకనాథరెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

ఉరవకొండ, నవంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదగవి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు, టీడీపీ నాయకులు సోమవారం ప్రారంభించారు. గ్రామంలోని ఆర్డీటీ కాలనీ నుంచి సూర్య దేవాలయం వరకూ రూ.38 లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు మాజీ ఎంపీపీ కుళ్లాయప్ప తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు చిరంజీవి, టీడీపీ నాయకులు రామస్వామి, నాగేంద్ర, భీమన్న, సుంకన్న, అఖిల్, లాల్‌స్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ధనార్జన

రాయదుర్గం రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క్రాకర్స్ అసోషియేషన్ సభ్యుడు గాజుల నరసింహులు గత సంవత్సరం అనారోగ్యంతో మరణించాడు. దీంతో క్రాకర్స్ అసోషియేషన్ తరపున అధ్యక్షుడు పౌరాళు ధనార్జన రూ.25 వేలను నరసింహులు భార్య శ్రీలక్ష్మికి సోమవారం అందజేశారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

యాడికి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మూడో సోమవారం పురస్కరించుకొని మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కోనరామలింగేశ్వరస్వామి ఆలయం, యాడికిలోని భైరవలింగేశ్వరస్వామి ఆలయం, భోగలింగేశ్వరస్వామి ఆలయం, రాయలచెరువులోని కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, గౌరీశంకర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



కోన, శెట్టూరులో అలంకరణలో స్వామివారు

- శెట్టూరు : స్థానిక శివాలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు.
- పామిడి: స్థానిక భోగేశ్వర ఆలయంలో స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి.. స్వామి వారిని దర్శించుకున్నారు.
- రాయదుర్గంరూరల్: స్థానిక శ్రీనీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా కుంభాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా పాలబావి వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గంగపూజ నిర్వహించారు. అక్కడి నుంచి శ్రీనీలకంఠేశ్వర స్వామి దేవాలయం వరకు కుంభాలను ఊరేగించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పామిడి: సహస్ర దీపాలంకరణ సేవలో భక్తులు

క్రైం న్యూస్..

డ్రిప్ పరికరాలకు నిప్పు



కాలిపోయిన డ్రిప్ పరికరాలు

యాడికి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలాయపల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో సుమారు రూ. లక్ష విలువజేసే డ్రిప్ పరికరాలు దగ్ధమయ్యాయి. రెండు ఎకరాల తోటకు సంబంధించిన డ్రిప్ పరికరాలను తోట వద్దనే ఉంచానని, సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో అవి పూర్తిగా కాలిపోయాయని బాధితు రైతు మధుసూదన్‌రెడ్డి వాపోయాడు.

జూదరుల అరెస్ట్

రాయదుర్గంరూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేకులకుంటలో సోమవారం పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ జయనాయక్ తెలిపారు. వారి నుంచి రూ. 11,300 స్వాధీనం చేసుకొని.. కేసు నమోదు చేశామని, కోర్టుకు హాజరుస్తామని చెప్పారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్ చోరీ

ఉరవకొండ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరు మండలంలోని వెంకటాంపల్లి పెద్దతండాలో పొలాల కోసం 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్, ఆయిల్‌ను సోమవారం చోరీ చేశారు. ఏఈ షేక్షావలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జ్యువెలరీ షాప్‌లో చోరీ

రాయదుర్గంరూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద మణికంఠ జ్యువెలరీషాప్‌లో సోమవారం చోరీ జరిగింది. కర్ణాటకలోని కొండ్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ జ్యువెలరీ షాపునకు వచ్చాడు. పెళ్లికి నగలు కావాలని మాయమాటలు చెప్పి.. 15 గ్రాముల చైను, 0.5 గ్రాముల ఉంగరాన్ని చోరీ చేసుకొని వెళ్లిపోయాడని ఆ షాపు యజమాని సత్యనారాయణ భార్య లీలావతి తెలిపారు. సీఐ జయనాయక్‌కు ఫిర్యాదు చేశారు.

మహిళకు తీవ్ర గాయాలు

బొమ్మనహాళ్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన జ్యోతి సోమవారం రాత్రి దర్గాహొన్నూరు గ్రామవైపు ఓ వ్యక్తి బైక్‌లో బయలుదేరింది. బైక్ అదుపు తప్పడంతో ఆమె కింద పడింది. ఆమె తలకు తీవ్ర గాయం కాగా.. స్థానికులు వెంటనే ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

పామిడి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అనంతపురంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు టీ సత్య బ్రూస్లీ, తిరుపతి, అభిరామ్, హెచ్ నవనీత్, నేనావత్ కీర్తి, జతిన్‌రెడ్డి, షాకీర్, సత్య గౌరవ్, గోకుల్ కృష్ణ, బనావత్ ఉమామహేశ్వరి, భవిష్య రెడ్డి, ఐమాన్, చరణ్ తేజ్ ప్రతిభచాటారు. ఈనెల 14 నుంచి 16 వరకూ కాకినాడలో నిర్వహించే 39వ సబ్-జూనియర్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో వీరు పాల్గొంటున్నట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ ఆర్ అనూరాధరెడ్డి సోమవారం తెలిపారు.

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు..



కణేకల్లు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అఖిల, ఇందుప్రియ, కావ్య సోమవారం మండలస్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో ప్రతిభ చాటారు. వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రెహనాబేగం తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ



ఉరవకొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో భాగంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో అనంతపురంలో వారం క్రితం నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మహేశ్వరి, కవిత ప్రతిభ చాటారు. వీరిని ప్రిన్సిపాల్ ఆదినారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ మస్తానయ్య సోమవారం అభినందించారు.

సెపక్ తక్రా పోటీలో ప్రతిభ

గుంతకల్లుటౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురు, శుక్రవారాల్లో నిర్వహించిన ఎస్కే యూనివర్శిటీ అంతర కళాశాల పురుషుల సెపక్ తక్రా పోటీల్లో స్థానిక ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తనేంద్ర, గంగాధర్, పవన్‌కుమార్, గోవర్ధన్‌నాయక్ ప్రతిభచాటారు. ఈ మేరకు రన్నరప్ ట్రోఫీ అందుకున్న వారిని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య సోమవారం అభినందించారు.



రన్నరప్ ట్రోఫీతో విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బంది

దర్గాకు పోటెత్తిన భక్తులు

బొమ్మనహాళ్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్గాహొన్నూరులో సయ్యద్ సర్మస్‌వలి చిష్తీ ఉరుసు ఉత్సవాలకు సోమవారం భక్తులు పోటెత్తారు. స్వామివారి సమాధికి దర్గాపీఠాధిపతులు పుష్పలంకరణ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచీ వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు